## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 70 శనివారం, జూన్ 8, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## తుమ్మిడిహట్టిలో కొత్త బ్యారేజీ కడతాం: మంత్రి ఉత్తమ్

పెద్దపల్లి: సుందిళ్ల, అన్నారం, మేడిగ బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. శుక్రవారం(జూన్7) మేడిగడ్డ బ్యారేజీని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చి పరిశీలించారు. అనంతరం అక్కడి ఎల్అండ్‌టీ గెస్ట్‌హౌజ్‌లో మీడియాతో మాట్లాడారు. 'నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నిర్మాణం మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలు రిపేర్ చేస్తున్నాం. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి వీలు లేదని ఎన్‌డీఎస్‌ఏ సూచించింది. వర్షాకాలం వచ్చినందున మరమ్మతు పనులు వేగవంతం చేస్తాం. తుమ్మిడి హట్టి దగ్గర కొత్త బ్యారేజి నిర్మిస్తాం బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లప్రాజెక్టు కుంగిపోయింది. దాని కోసం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం. ఎన్నికల కోడ్ వల్ల మరమ్మతుల రివ్యూకు రాలేకపోయాం. అందుకే ఇప్పుడు వచ్చి పరిశీలించా' అని ఉత్తమ్ తెలిపారు.

## కవితపై సీబీఐ సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్.. పరిగణలోకి తీసుకున్న కోర్టు



ఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో కల్వకుంట్ల కవిత పాత్రపై సీబీఐ శుక్రవారం(జూన్7) సప్లిమెంటరీ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌పై విచారణ జరిపిన రౌస్ ఎవెన్యూ కోర్టు దానిని పరిగణలోకి తీసుకుంది. సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 21 వరకు కోర్టు పొడిగించింది. జైలులో చదువుకోవడానికి తనకు 9 పుస్తకాలు కావాలని కవిత కోర్టును కోరోగా కోర్టు ఆమె విజ్ఞప్తిని అంగీకరించింది. కాగా, కవితపై ఇప్పటికే సీబీఐ ఫైల్ చేసిన ప్రధాన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణలోకి తీసుకున్న విషయం తెలిసిందే. కేసులో కవిత పాత్ర కీలమని, సౌత్‌గ్రూపు ఏర్పాటులో ఆమె ముఖ్య పాత్ర పోషించారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొంది. లిక్కర్ పాలసీ రూపకల్పనకు ప్రతిఫలంగా ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపులిచ్చారని అభియోగాలు మోపింది.

# ఎన్డీయే స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తా..

- ఎన్డీయే ఎంపీలకు 24/7 అందుబాటులో ఉంటా
- ఏపీ విజయం అభివృద్ధి ఆకాంక్షల ప్రతిబింబం
- చంద్రబాబుకు పేదల సంక్షేమమే ముఖ్యం
- పవన్ కేవలం పవన్ కాదు ఒక తుఫాను
- కాంగ్రెస్ వచ్చే పదేళ్లలో కూడా వంద దాటదు
- తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు విఫలమైంది
- అందుకే మాకు రెట్టింపు సీట్లు: ప్రధాని మోదీ
- ఎన్డీయే పక్ష నేతగా మోదీ ఏకగ్రీవ ఎన్నిక
- చంద్రబాబు, నితీశ్, పవన్, తదితరుల మద్దతు



న్యూఢిల్లీ, జూన్ 7 : కేంద్ర ప్రభుత్వ పాలనకు సంబంధించి ఇక అన్ని నిర్ణయాలూ ఏకాభిప్రాయంతోనే తీసుకునేందుకు కృషి చేస్తానని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. అన్నింటికన్నా దేశం ముఖ్యం అన్న సూత్రానికి కట్టుబడి ఎన్‌డీఏ కూటమి పని చేస్తుందని చెప్పారు. శుక్రవారం ఉదయం పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాలులో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత కూటమి ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఎన్‌డీఏ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తానని ప్రకటించారు. వాజ్‌పేయి, ప్రకాశ్ సింగ్ బాదల్, జార్జి ఫెర్నాండెజ్, శరద్ యాదవ్, బాల్ ఠాక్రేలు వేసిన కూటమి బీజాలు ఇవాళ బలమైన వృక్షంగా మారాయని, ప్రజలు దానికి దోహదం చేశారని ఆయన చెప్పారు. ఆ మహానుభావుల వారసత్వం తనకు లభించినందుకు గర్వంగా ఉందన్నారు. తన పక్కన ఉన్న ఎన్డీయే నేతలందరిలోనూ ఒక సమాన లక్షణం కనపడుతోందని, అదే సుపరిపాలన అని మోదీ చెప్పారు. తాను గుజరాత్‌లో ఉన్నా, చంద్రబాబు ఏపీలో ఉన్నా తమందరి పాలనలో కేంద్ర బిందువు పేదల సంక్షేమమేఅన్నారు. ఎన్‌డీఏ కూటమి భారతదేశ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు అంకిత భావంతో పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. విపక్ష నేతలు చెబుతున్నట్లుగా తమనెవరూ ఓడించలేదని మోదీ అన్నారు. అదే సమయంలో ఓడిపోయిన వారిని అపహాస్యం చేయబోమని చెప్పారు. తాజా ఎన్నికల తీర్పు దేశం ఎన్‌డీఏ కూటమినే విశ్వసిస్తోందనే విషయాన్ని స్పష్టం చేసిందని మోదీ వ్యాఖ్యానించారు. గత పదేళ్ల పాలన ట్రెయిలర్ మాత్రమేనని తాను గతంలో చేసిన వ్యాఖ్యలు కేవలం ఎన్నికల ప్రసంగం కాదని, తన నిశ్చితాభిప్రాయమని మోదీ చెపారు. పార్లమెంటులోని అన్ని పార్టీలు తమకు సమానమేనన్నారుతన పక్కన ఉన్న ఎన్డీయే నేతలందరిలోనూ ఒక సమాన లక్షణం కనపడుతోందని, అదే సుపరిపాలన అని మోదీ చెప్పారు. తాను గుజరాత్‌లో ఉన్నా, చంద్రబాబు ఏపీలో ఉన్నా తమందరి పాలనలో కేంద్ర బిందువు పేదల సంక్షేమమేఅన్నారు. ఎన్‌డీఏ కూటమి భారతదేశ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు అంకిత భావంతో పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. విపక్ష నేతలు చెబుతున్నట్లుగా తమనెవరూ ఓడించలేదని మోదీ అన్నారు. అదే సమయంలో ఓడిపోయిన వారిని అపహాస్యం చేయబోమని చెప్పారు. తాజా ఎన్నికల తీర్పు దేశం ఎన్‌డీఏ కూటమినే విశ్వసిస్తోందనే విషయాన్ని స్పష్టం చేసిందని మోదీ వ్యాఖ్యానించారు. గత పదేళ్ల పాలన ట్రెయిలర్ మాత్రమేనని తాను గతంలో చేసిన వ్యాఖ్యలు కేవలం ఎన్నికల ప్రసంగం కాదని, తన నిశ్చితాభిప్రాయమని మోదీ చెపారు. పార్లమెంటులోని అన్ని పార్టీలు తమకు సమానమేనన్నారు

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### కోకాకోలా గ్రూప్ డైరెక్టర్‌ను కోరిన మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి



హైదరాబాద్, జూన్ 7 : అమెరికా పర్యటనలో ఉన్న మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అట్లాంటాలోని కోకాకోలా హెడ్ క్వార్టర్స్‌లో ఆ కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్‌తో సమావేశమయ్యారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోకాకోలా యాజమాన్యాన్ని మంత్రులు ఆహ్వానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన పరిస్థితులను విజువల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడ ప్లాంట్ స్థాపించినా అందుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని కోకాకోలా ప్రతినిధులకు మంత్రులు హామీ ఇచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని జోనథన్‌కు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానంపట్ల సానుకూలంగా స్పందించిన జోనథన్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. కాగా, మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో తెలంగాణ పరిశ్రమల బృందం శుక్రవారం అట్లాంటాలో డెల్టా ఎయిర్‌లైన్స్ సీటీవో నారాయణన్ కృష్ణకుమార్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలున్నాయని, ప్రభుత్వం అన్ని రకాలుగా సౌకర్యాలూ కల్పిస్తుందని శ్రీధర్‌బాబు వివరించారు. ప్రజెంటేషన్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన కృష్ణకుమార్, డెల్టా ఏవియేషన్ టీమ్.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసింది. హైదరాబాద్ నుంచి అట్లాంటాకు నేరుగా విమానం నడపాలంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరగా.. డెల్టా ఎయిర్‌లైన్స్ యాజమాన్యం సానుకూలంగా స్పందించింది.



## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా రాహుల్ గాంధీ!

### పార్టీలో అంతర్గతంగా పెరుగుతున్న ఒత్తిడి

### నేడు వర్కింగ్ కమిటీ భేటీలో నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 7: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా రాహుల్‌గాంధీని ఎన్నుకొనే అవకాశం ఎక్కువగా కనబడుతోంది. గత రెండు దఫాలుగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సోనియాగాంధీ వ్యవహరించారు. ఆమె ప్రత్యక్ష రాజకీయాల నుంచి విరమించుకోవడం పదేళ్లుగా నామమాత్రంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ నాయకత్వంలో తిరిగి జాతీయ స్రవంతిలో పుంజుకొని సాధారణ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించడంతో ఆయన్నే పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నుకోవాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. ఇటీవలి వరకు పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ వచ్చిన తిరువనంతపురం ఎంపీ శశి?థరూర్ కూడా రాహుల్ పార్లమెంటరీ పార్టీ బాధ్యతలు చేపట్టాల్సిన తరుణం వచ్చిందని 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు. సాధారణంగా పార్లమెంటరీ పార్టీ లీడరే కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి అవుతారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహుర్తం ఖరారు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ముహుర్తం ఖరారు అయ్యింది . ఈనెల 12న గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద స్థలంలో ఉదయం 11. 27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, నాయకుడు డీటీ జనార్ధన్ తదితరులు వేదిక స్థలాన్ని పరిశీలించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీ , కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీక్షరం చేయనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1995, 1999 వ సంవత్సరంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా రాష్ట్రం విభజన తరువాత 2014-19 వరకు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 175 సీట్లకు గాను టీడీపీ సొంతగా 134 సాధించగా కూటమి సభ్యులైన జనసేన 21, బీజేపీ 8 సీట్లతో విజయం సాధించింది. దీంతో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



# యువత వ్యాపార రంగాన్ని ఎంచుకొని ఇతరులకు ఆదర్శంగా ఉండాలి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 7 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో యువత వ్యాపార రంగంలో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుండగానిగోపాల్ గౌడ్, కుమారుల నూతన ఎలక్ట్రికల్ శానిటేషన్ షాపును ప్రారంభించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. వ్యవసాయా గృహపకరణ సంబంధించిన వస్తువులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గిరిజన గురుకుల పాఠశాలలో సీఈసీ ,బైపీసీ గ్రూపుల లో తక్షణమే విద్యార్థులను చేర్చుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ సెక్రెటరీ తో ఫోన్లో సంభాషించి తక్షణమే సమస్యను పరిష్కరించారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో.... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి గుడిపూడి నారాయణరావు మేనేని మాధవరావు గుండ గాని సుధాకర్, కొండరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, అక్కినపల్లి రాములు ఉప్పల శ్రీనివాస్, బొంకూరి సుమన్ ,రంజిత్ జనార్ధన్ బొంకురి నాగయ్య పాల్గొన్నారు




# పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్ 7: పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ కొరకు లింగాకర్షణ బుట్టలు వాడాలని నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి వంగ,రఘు అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామంలో రైతులకు కార్గిల్ సంస్థ, సేఫర్డ్ సంస్థ సహకారంతో లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వంగ,రఘు మాట్లాడుతూ పత్తి పండించే రైతులందరూ మంచి పత్తిని పండించాలంటే పురుగుల నియంత్రణ చాలా అవసరమని, అందులో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు అనేది ఎక్కువగా నష్టం చేస్తున్నదని, దీనివల్ల పత్తి దిగుబడి తగ్గడం, పత్తి నాణ్యత తగ్గడంతో మార్కెట్లో మంచి రేటు రాకపోవడం వలన రైతులకు చాలా నష్టం జరుగుతుందన్నారు. గులాబీ రంగు పురుగు నియంత్రణ కొరకు లింగాకర్షణ బుట్టలను గ్రామంలో పత్తి పండించే రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా గ్రామంలోని రైతులందరూ పత్తి పెట్టిన 45 రోజులకు వీటిని పెట్టడం వలన మగ రెక్కల పురుగులను నియంత్రణ జరుగుతుందని, మంచి పత్తిని పండించాలంటే రైతులందరూ ఎండాకాలం దుక్కులు చేసుకోవాలన్నారు. భూమిలో దాగి ఉన్న ప్యూపదశ పురుగులను నియంత్రించ వచ్చున్నారు. విధిగా లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవడం వల్ల పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవపూర్ రైతు ఉత్పత్తిదారుల ప్రతినిధులు మౌనిక,రాజేందర్,లత మరియు 120 వరకు మంది గ్రామ పత్తి రైతులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ




జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్ 7: బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మిడుదుల కొమురుమల్లు గారు ప్రమాదవశాత్తూ మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల విలువైన చెక్కును నామినీ గా ఉన్న ఆయన కుమారుడు కొమురయ్య భార్య కొమురవ్వ కు చెక్కును మాజీ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ అందజేశారు..వారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# బడిబాటను పకడ్బందీగా నిర్వహించాలి

## విద్యాధికారి నీలకంఠం

జనసముద్రం న్యూస్, జూన్ 7 (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను మండల విద్యాధికారి నీలకంఠం శుక్రవారం నాడు పరిశీలించారు మైనర్ రిపేర్స్, టాయిలెట్స్ నిర్మాణం ఎలక్ట్రికల్ వర్క్సను పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు అలాగే బడిబాటను పకడ్బందీగా నిర్వహించి పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచాలని తెలిపారు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

## బంజారా యూట్యూబ్ సాంగ్ ప్రారంభోత్సవం





జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :7 దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 8 గంటలకు భవనం ఆవరణలో అధ్యక్షుడు ఎన్ వి టీ సభ్యులతో కలిసి మొక్కను నాటినారు. అనంతరం కోబ్బరకాయ కొట్టి యూట్యూబ్ సాంగ్ సన్నివేశాన్ని ప్రారంభించి యూట్యూబ్ టీమ్ కి శుభాకాంక్షలు తెలియజేసినారు. అధ్యక్షుడు ఎన్ వి టీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు పెంచాలని, ప్రతి ఇంటి ముందల మొక్కను నాటాలని, రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటాలని, ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ఒక్కరి ఇంటి ముందల చెట్టు ఉండడం వల్ల మంచి ఆక్సిజన్ అందుతుందనీ పచ్చదనంతో కంటి చూపు పెరుగుతుందనీ వాతావరణం లో కాలుష్యం తగ్గుతుందనీ ఈ సంవత్సరం చూస్తే 48 డిగ్రీల నుండి 53 డిగ్రీల వరకు ఎండ తీవ్రత పెరిగిందని దానికి కారణం మనం చెట్లు పెంచకపోవడం అని ముందు ముందు ఇలాగే చెట్లు లేకపోతే ఇంకా ఎండ తీవ్రత పెరిగి ప్రాణాలు కూలిపోయే ప్రమాదాలు ఉంటాయి కాబట్టి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించి మొక్కలు నాటాలని సందర్భంగా వారు అన్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో క్రీడాకారులు కళాకారులు ఎంతో నైపుణ్యం ఉన్న కొండ మన దేవరకొండ అని అన్నారు, బంజారా సాంగ్ ఈరోజు చిత్రీకరించడం జరిగినదనీ ఈ బంజారా యూట్యూబ్ సాంగ్ లో హీరోగా ఆర్య, హీరోయిన్ సవిత, అలాగే దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోను నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో డాన్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు యూట్యూబ్ సాంగులో నటిస్తున్నారనీ, డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్ జగన్ ఆధ్వర్యంలో వీరందరూ నేర్చుకున్నారని, వీరందరూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కావడం ఎంతో గర్వంగా ఉందని అధ్యక్షుడు ఎన్ వి టీ తెలియజేసినారు. క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, సముద్రాల వెంకన్న, అంజి, వేణుగోపాల చారి, మాకం మహేష్ ,సైదులు, బాలరాజు, బాలాజీ, సత్యం ,అమిత్, గంగరాజు ,సుభాష్, మనోజ్, డాన్సర్లు, క్రీడాకారులు, కళాకారులు, నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా అక్షరస్కూల్ నడిపిస్తున్న యాజమాన్యం

## సరైనఅనుమతులు లేకుండానే పదవ తరగతి హైస్కూల్ గా ప్రచారం

## మొద్దు నిద్రలో ఉన్న విద్యాశాఖ అధికారులు.









జనసముద్రం న్యూస్ జూన్ 7 మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని గంధంపల్లి అక్షర స్కూల్ యాజమాన్యం, విద్యాశాఖ ప్రవేశపెట్టిన నిబంధనలను తుంగలో తొక్కి వారిష్టానుసారంగా ఒకటి నుంచి ఏడో తరగతి ఉన్న పాఠశాలను హైస్కూల్ గా నామకరణం చేసి అసత్య ప్రచారాలు చేయడం,స్థానికంగా ఉన్న ప్రజలకు పలు అనుమానాలకు దారితీస్తుంది. ప్రైమరీ స్కూల్గా ఉన్న పాఠశాలను హైస్కూల్ గా నామకరణ చేయడం వెనుక కేవలం ధనాశ తప్ప మరి వేరే దృక్పథం లేదనివిషయం తేటతెల్లమవుతుందని స్థానికంగా ఉన్న ప్రజలు గుసగుసలాడుతున్నారు.హై స్కూల్ స్థాయి పాఠశాల పెట్టాలంటే దానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తూ, ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాంటివి ఏమీ చేయకుండా కేవలం అదిగా ఫీజులు వసూలు చేయొచ్చని ఒకే ఆలోచనతోటి ఇలాంటి దుస్సాహానికి పాల్పడడం హేయమైన చేయగానే భావించాల్సి పరిస్థితి ఏర్పడిందని పలువురు విద్యావంతులు అభిప్రాయపడ్డారు. గతంలో కూడా ఈ అక్షర స్కూల్ యాజమాన్యంపై అనేక విద్యాపరమైన ఆరోపణలు వెళ్ళువెత్తాయి ,రవాణా శాఖ అధికారుల నిబంధనలను పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులో నడుపుతూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని గతంలో అనేకసార్లు స్కూల్ యాజమానికి ఫిర్యాదు చేసిన ఈవేమి లెక్కచేయకుండా వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని గతంలో అనేక వార్త కారణాలు వచ్చిన కూడా, వాటిని పట్టించుకోకుండా విద్యాశాఖలో మా సన్నిహితులు ఉన్నారని ధీమా తోటి వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై విద్యాశాఖ కొరడా జుపించి, వారికి జారీ చేసిన లైసెన్సుల్ని రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉన్న ప్రజలు విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు..




# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించొద్దు... పట్లోళ్ల శశిధర్ రెడ్డి

జన సముద్రం న్యూస్, జూన్ 7, (పాపన్నపేట ) రాష్ట్రంలో కుల గణన చేసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు ఈ ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు ఈ విషయం గతంలోనే కెసిఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం గుర్తు చేశారు



# "జయశంకర్ బడిబాట"

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 07,మండల పరిధిలోని చిలుకూరు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల నందు ఈరోజు రెండు పాఠశాలల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో బడిబాటను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, పోషకవిలువతో కూడిన భోజనం విద్యావంతులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయ బృందం, సకల సౌకర్యాలతో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుంది. కావున ప్రభుత్వ బడుల్లోనే బాల బాలికలను చేర్పించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ బడిబాట నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్యవంశీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వూట్ల శంకర్రావు, వూట్ల రాధాకృష్ణ, ఉపాధ్యాయులు భూలక్ష్మి సుజాత అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, డ్వాక్రా మరియు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

## కీ.శే.గుండుబుచ్చమ్మ,బాలయ్య, జ్ఞాపకార్థం శ్రీరామ్ సుభాషిణి, అనంత రామ్ రిటైర్డు హెల్త్ డిపార్ట్ మెంట్

## నూరేళ్ళు చల్లగా ఉండమని దీవించిన భోజనాలరామస్వామి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :7 అమ్మ, నాన్నల జ్ఞాపకార్థం బీద కుటుంబనకు బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేత శ్రీమతి శ్రీరామ్ సుభాషిణి , అనంతరామ్ రిటైర్డ్ హెల్త్ తన అమ్మ, నాన్న కీ. శే గుండు బుచ్చమ్మ, బాలయ్యల జ్ఞాపకార్థం స్థానిక దేవరకొండ గంజి భోజనాల రామస్వామి బీద కుటంబమనకు 25 కిలోల బియ్యం మరియు నిత్యావసరం సరుకులు ఈ రోజు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఆడిటర్ వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి, లతో కలిసి అందజేసినారు.ఈ సందర్బంగా శ్రీమతి సుభాషిణి అనంతరామ్ మాట్లాడుతూ మా పెన్షనర్స్ సేవాసదనం వారు మాకు ఈ సేవచేసే అవకాశం కల్పించినందులకు ధన్యవాదములు తేలియజేస్తున్నాము అన్నారు. సహాయం పొందిన గంజి రామస్వామి దాత సుభాషిణి కుటుంబనకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ గుమ్మడవెల్లి కోటయ్య,ముసిని వీరయ్య,పున్న వెంకటేష్ నేత తదితరులు పాలుగోన్నారు.




# చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని వినతి

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్యక్షుడు బాలకృష్ణ

జన సముద్రం న్యూస్, జూన్ 7, (పాపన్నపేట)హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను కొందరు చంపడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ పేర్కొన్నారు శుక్రవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్లో పాపన్నపేట ఎస్సై కి కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు గోహత్య నిషేధ చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు




## విద్యార్థినీ విద్యార్థులకు లకు చట్టాలపై అవగాహన సదస్సు"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 7 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మహబూబాబాద్.ఈ షీ టీం అవగాహన కార్యక్రమం ను షీ టీం ఎస్సై సునంద మేడం పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షను రాయడానికి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు షీ టీం ఏఎస్ఐ ఆనందం షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థినిలు, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ లకి ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీ టీం ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు మరియు విద్యార్థినిలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేయాలని పేర్కొన్నారు. మహబూబాబాద్ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం నందుషీ టీం సిబ్బంది అరుణ్ పాల్గొనడం జరిగింది.




## చిన్నంబాయి మండల పరిధిలోని గడ్డబస్వాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల

జనసముద్రం న్యూస్ చిన్నంబాయి మండలం/ జూన్ 07 నందు ఈరోజు బడిబాటను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, పోషకవిలువతో కూడిన భోజనం విద్యావంతులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యను అందించడం జరుగుతుంది. కావున ప్రభుత్వ బడుల్లోనే బాల బాలికలను చేర్పించి ఈ అవకాశాన్న ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కావున కార్యక్రమంలో ఉపాధ్యాయుడుకర్ణాకర్ మరియు అంగన్వాడీ టీచర్ వెనమ్మ ఇతరుల పాల్గొన్నారు

## గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి.మధిర హెచ్పి గ్యాస్ డీలర్ దోసపాటి కళ్యాణి.



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 07, మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ మధిర లో గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి కన్స్యూమర్ ఈ కేవైసీ ని తప్పకుండా చేపించుకోవాలని హెచ్.పీ గ్యాస్ డీలర్ దోస్పాటి కళ్యాణి తెలిపారు. ఈ కేవైసీ చేయించుకునే గడువు జూన్ 30 వరకు మాత్రమే ఉన్నట్లు ఆమె తెలిపారు. గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్క కన్స్యూమర్ ఈ కేవైసీ చేయించుకొని యెడల తమ యొక్క గ్యాస్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయచుకోవడానికి ఇంటి వద్దకు మా సిబ్బంది వస్తారని వారు ఈ కేవైసీ ని పూర్తిగా ఉచితంగా చేస్తారని తెలిపారు దీనికోసం ఎవరు ఎటువంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ ఎక్స్పైరీ డేట్ అయిపోయిన పైప్ లు ఉంటే పైప్స్ మార్చు కోవాలన్నారు పైప్స్ మార్చినందుకు అమౌంట్ చెల్లించాలన్నారు. కావున ఈ కేవైసీ చేయడానికి మా సిబ్బంది మీ ఇంటి దగ్గరికి వచ్చి చేస్తారు కావునా ప్రతి ఒక్కరూ దీనికి సహకరించగలరని మధిర హెచ్పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దోసపాటి కళ్యాణి తెలిపారు.



## వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బంక్ ప్రారంభం తీరనున్న వాహనదారుల కష్టాలు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 7 జూన్ జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి లో గల డీజిల్ బంక్ పెట్రోల్ బంక్ గా అప్డేట్ అయ్యి పనులన్నీ పూర్తిచేసుకుని శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు.చుట్టుపక్కల రైతులు, ప్రజలు, సొసైటీ సభ్యుల సహకారంతో ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జమ్మికుంట- వీణవంక ప్రధాన రహదారిలో గల ఈ బంకు డీజిల్ బంకుగా ప్రారంభం అయి రైతులకు చాలావరకు ఉపయోగపడింది.జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఈ బంకు చుట్టు ప్రక్కన గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడింది.ఇప్పుడు పెట్రోల్ అందుబాటులోకి రావడం వలన ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.రైతులు నాట్లు వేసే సమయంలో, వరికోతల సమయంలో జమ్మికుంటకు వెళ్లకుండా తమ పనులు పూర్తి చేసుకున్నారు.రాబోయే రోజుల్లో జమ్మికుంట సొసైటీ మరింత అభివృద్ధి చెంది రైతులకు మరింత సేవ చేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కానుపులను చేయాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 7 వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు. శుక్రవారంమహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిర్శనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని పేరుకొన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడానికి ముందస్తు ప్రణాలికలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సాధారణ కాన్పులను చేయాలని వైద్యాధికారికి మరియు స్టాఫ్ నర్సుకు ఆదేశించారు. సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని ఆమె పేరుకొన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టిబి స్పూటం క్యాంప్ ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి , జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ బిక్షపతి, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి పౌరుని ప్రాథమిక విధి

### బలరాం తండా మాజీ సర్పంచ్ హరినాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమనగల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఈరోజు మంగలి తండా, బలరాం తండాలలో ఇంటింటికి తిరిగి పాఠశాలలో పది మంది విద్యార్థులను చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బలరాం తండా మాజీ సర్పంచ్ హరినాయక్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కావలసింది ఆస్తిపాస్తులు కాదని, నాణ్యమైన విద్యని ఇలాంటి విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే దొరుకుతుందని అందుకోసమే ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి పౌరుని ప్రాథమిక విధి అని వారన్నారు. ఈ రోజుల్లో నడుస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలను పరిశీలిస్తే చాలా పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులను చదివిస్తే భవిష్యత్తులో వారికి ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులంతా ఉన్నత పాఠశాల విద్య వరకు తమ పిల్లలను స్థానికంగా ఉన్న పాఠశాలల్లోనే చేర్పించి, వారి భవిష్యత్తుకు నాంది పలకాలని దాన్ని ఎవరు విస్మరించరాదని తెలిపారు. నేడు ఉన్నటువంటి ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య అభివృద్ధి కోసం అనేక రకాల సౌకర్యాలను పాఠశాలల్లో కల్పిస్తున్నాయని ఇవాళ ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య విద్యార్థులకు కావలసిన లాబరేటరీ, గ్రంథాలయాలు ఉన్నాయని సంవత్సర మధ్యకాలంలో అనేక సహ పాఠ్య కార్యక్రమాలకు సంబంధించి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు వీణ, రజిత, గ్రామస్తులు ఉపాధ్యాయులు దేశభయిన. వెంకన్న, వీ. శశిధర్, బలాస్టి. రమేష్, భూక్య. బాలాజీ, కారిపోతుల. యుగంధర్, ఎం. శ్రీనివాస్, ఏ. రామాచారి, ఎండి. ఉస్మాన్, ఎస్. హైమ, ఎస్కే . షమీం పాఠశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.లి

# జూన్ 9వ తేదిన జరుగనున్న గ్రూప్ ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐ.పి.ఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 7 జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో పరీక్ష రాయనున్న 4412 మంది అభ్యర్థులు..బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది, ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దు, గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐ.పి.ఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐ.పి.ఎస్ మాట్లాడుతూ...తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి. పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో మొత్తం 4412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సేవలకు గాను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఉంటారని, రెండు, మూడు సెంటర్లకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచనలు చేశామన్నారు. గ్రూప్%-×% ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా టి.జి.ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు ప్రతి సెంటర్ కు స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు. అభ్యర్థులకు సూచనలు:-పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. హాల్ టికెట్ పై ఒక ప్రస్తుత పాస్ ఫోటో అతికించాలి, అలాగే హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్,అనాలాగ్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పుస్తెలతాడుల దొంగలు అరెస్ట్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో చైన్ స్నాచింగ్లకు పాల్పడిన ఇద్దరు అన్నదమ్ములను అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు.భువనగిరి మండలం జమ్మాపురం,గుండాల మండలం అనంతారంలో బైక్పై వెళ్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న మహిళలను టార్గెట్ చేసి మెడలో నుంచి చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేశామన్నారు.వారి నుంచి రెండు చేన్లు బైక్ను స్వాధీనం చేసుకున్నామన్నారు.




## ఈనెల 11న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 11న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి తెలిపారు.సభ్యులు ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆమె తెలిపారు.జిల్లా స్థాయి అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 7 జూన్ ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను శ్యాంసుందర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా జమ్మికుంటలోని ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లో గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద బీమా 1 లక్ష రూపాయల చెక్కుని మృతుని భార్య గన్ను అరుణకి ఇల్లందకుంట మండల వ్యవసాయ అధికారి రజిత సమక్షంలో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ అందజేశారు.అనంతరం వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు ఖాతాదారులకు బ్యాంకు సేవలతో పాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు.గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5వేల రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు, వినియోగదారుల సేవ కేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డుతో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు, జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధి కొరకు రుణాలు కూడా అందిస్తున్నామని ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో వసూళ్ల దుమారం

## ప్రక్రియ వాయిదాతో వెలుగులోకి మరిన్ని వాస్తవాలు

## ముందున్న ప్రభుత్వం

## 50 కోట్లకు పైగా... వసూలు చేసినట్టు స్కాం ఆరోపణలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 7 జన సముద్రం ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు నిలిచిపోయాయి. ఈ బదిలీల్లో భారీగా డబ్బు చేతులు మారిందన్న ఆరోపణలు ఉన్నాయి.రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావిడిగా నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల వ్యవహారం తాజా మాజీ మంత్రి మెడకు చుట్టుకుంటోంది. ఈ బదిలీలకు సంబంధించి కోట్లాది రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తమ దగ్గర డబ్బులు తీసుకుని కూడా బదిలీలు చేయడం లేదన్న విమర్శలను ఉపాధ్యాయులు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా 1800 మంది ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. విద్యా శాఖలో ఈ బదిలీలకు సంబంధించిన సిఫార్సులు, పైరవీలకు భారీ మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ దందా వెనుక మాజీ మంత్రి పేషీతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది హస్తం ఉన్నట్లు కూటమి నాయకులు భావించారు. అందుకే విద్యాశాఖ కమిషనర్తో మాట్లాడి బదిలీలకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయవద్దని ఆదేశాలు ఇప్పించారు. ఉపాధ్యాయుల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసిన వ్యక్తులు అధికారులు కలిసి ఎన్నికలకు ముందు హడావిడిగా ఈ బదిలీలు చేపట్టారని అంటున్నారు. వీటిపై అప్పట్లోనే అనేక ఆరోపణలు వచ్చాయి.బదిలీలు ప్రక్రియ నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖలోని కీలక అధికారి సహకారాన్ని అందించారని టాక్ నడుస్తోంది.విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు చేయడంతో ఆ సంవత్సరం ముగింపు రోజు పాత పాఠశాలలలో రిలీవ్ అయి, కొత్త బడుల్లో చేరాలని మొదట ఆదేశాలు ఇచ్చారు. ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో కోడ్ ముగిసిన తర్వాత కొత్త పాఠశాలల్లో చేరాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలిచ్చింది.ఎన్నికల కోడ్ గురువారంతో ముగిసింది. దీంతో ఉపాధ్యాయులు కొత్త బడుల్లో చేరే అంశం వెలుగులోకి వచ్చింది. ఈ బదిలీల్లో భారీగా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వీటిని తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. రాజకీయ సిఫార్సు బదిలీలకు ఒక్కో ఉపాధ్యాయుడు మూడు లక్షల నుంచి ఆరు లక్షల వరకు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది.ఇప్పుడు వీరంతా ఆందోళన



చెందుతున్నారు. డబ్బులు పోయి బదిలీలు జరగకపోవడంతో వీరంతా ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు బాధిత ఉపాధ్యాయ సంఘం తరఫున ఒక ప్రకటన విడుదల చేశారు. 50 కోట్లకు పైగా స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఒక్కో ఉపాధ్యాయుడు భారీగానే సమర్పించుకున్నట్లు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో 50 కోట్లకు పైగా స్కామ్ జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా అప్పటి మంత్రి కార్యాలయం కేంద్రంగానే వసూళ్ల పర్వం కొనసాగిందన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో టీచర్ల బదిలీల వ్యవహారం ఆ సీనియర్ మెడకు చుట్టుకుంటుంది. ఈ కార్యాలయంలో పని చేసిన సిబ్బంది ఈ ముడుపుల వ్యవహారంలో కీలక పాత్ర పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ అక్రమ బదిలీలు వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖలో పెద్దగా భావించే వ్యక్తి జోక్యం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఈ ముడుపుల వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారు అన్నది బయటకు రానుంది. దీనిపై ఇప్పటికే తీవ్ర ఆగ్రహంగా ఉన్న ఉపాధ్యాయులు తాము డబ్బులు ఇచ్చిన మంత్రి పేరును కూడా బహిరంగనే చెబుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ వ్యవహారం ఎటువైపు వెళుతుందో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.ఏది ఏమైనా తమను బదిలీ చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బదిలీలను పూర్తిగా నిలిపివేస్తారా..? బదిలీలపై విచారణను నిర్వహిస్తారా.? అన్నది కొద్ది రోజుల్లో తేలనుంది. ఏది ఏమైనా హడావిడిగా నిర్వహించిన బదిలీల వల్ల ఇప్పుడు వందలాది మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.



## తుక్కాపురంలో దొంగల బీభత్సం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని గోపగోని నవీన్ ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడ్డారు.ఇంట్లో ఉన్న బీరువాను బయటకు ఈడ్చుకు వెళ్లి నగదు తో పాటు పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఘటనతో గ్రామస్తులంతా ఒక్కసారిగా భయపడిపోయారు.



## విత్తనాల దుకాణాల తనిఖీ పాపన్నపేట ఎస్సై నరేష్

జన సముద్రం న్యూస్, జూన్ 7 (పాపన్నపేట ) రైతులకి నష్టం జరిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ స్థానిక ఎస్సై పేర్కొన్నారు పాపన్నపేటలోని విత్తన ఎరువు దుకాణాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని విత్తనాల బిల్లులు రిజిస్టర్లలో పూర్తి వివరాలు నమోదు చేయాలని డీలర్లకి సూచించారు



## వ్యవసాయ ట్రాక్టర్ తగలబెట్టిన గుర్తు తెలియని దుండగులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 7 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గొల్లగూడెంలో గుర్తుతెలియని దుండగులు ఓ రైతు వ్యవసాయ ట్రాక్టర్ను తగలబెట్టిన ఘటన జరిగింది.గొల్లగూడెం కి చెందిన గుండెబోయిన సత్యానందం అనే రైతు వ్యవసాయ ట్రాక్టర్ ను కొందరు కావాలని తగలబెట్టినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు.ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ
## ఆధ్వర్యంలో భయ్య భవాని ప్రసాద్ కు సన్మానం

జనసముద్రం న్యూస్ జూన్ 07: డిండి:- ఇటీవల వెలబడిన ఆల్ ఇండియా నీట్ పరీక్ష ఫలితాలలో 720 మార్కులకు గాను 552 మార్కులు సాధించిన నల్లగొండ జిల్లా డిండి మండలం తవక్లాపూర్ గ్రామానికి చెందిన భయ్యా వెంకటయ్య రమాదేవీ ల కుమారుడు భయ్యా భవాని ప్రసాద్ ఉత్తీర్ణత సాధించాడు.ఈ సందర్భంగా శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్య చేతుల మీదుగా భయ్యా భవాని ప్రసాద్ కు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు తవక్లాపూర్ గ్రామానికి, మండలానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,సహాయ కార్యదర్శి బయ్య శ్రీను,గోరటి అల్లయ్య,నూనె వెంకటేష్,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## నెమరగోములలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయదారులతో చర్చించిన మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో గత ఏడు నెలలుగా నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీల సమస్యల పరిష్కారం కోసం బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు సంకూరి కృష్ణ సంబంధిత వ్యవసాయదారులతో చర్చించడం జరిగింది.






## మధిర మండలం ఖమ్మంపాడు
## యుపిఎస్ పాఠశాల నందు బడిబాట కార్యక్రమం.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 07,ఈ రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా యుపిఎస్ మధిర మండలం ఖమ్మంపాడు నందు బడిబాట ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు సన్నాక సమావేశం హెచ్ ఎం కొమ్ము శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బంకా మాణిక్యం ఉపాధ్యాయులు టి.కృష్ణారెడ్డి ఎస్.కె మదర్ సునీత,జ్యోతి,మొదలగువారు,పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని మక్తఅనంతారం గ్రామానికి చెందిన గ్యార రమేష్ కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి.వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.



## కలప స్మగ్లర్ కు 14 రోజుల రిమాండ్

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 7 జన్నారం మండలంలోని పైడిపల్లి బీట్ లో అక్రమంగా చెట్లను నరికిన ఎడమ లక్ష్మణ్ కు లక్షెట్టి పేట్ జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు తాళ్ళ పేట రేంజ్ ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు తెలిపారు పొనకల్ గ్రామపంచాయతీ లోని పైడిపల్లి బీట్ లో ఎన్నోసార్లు చెట్లు నరుకుతుండగా దొరికిన బైండ్ ఓవర్ విధించిన లక్ష్మణ్ తన ప్రవర్తన మార్చు కోకపోవడంతో విలువైన టేకు చెట్లను నరకడం మానక పోవడంతో తన ప్రవర్తన ఇంతకీ మార్చు కోక పోవడంతో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని లక్షటీ పేట సబ్ జైలుకు పంపామని ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు తెలిపారు ఈ కార్యక్రమంలో బీట్ అదికారులు శ్రీనివాస్ తిరుపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## బీబీనగర్ మండలంలో
## శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంతో పాటు కొండమడుగు,వెంకిర్యాల గ్రామాలలోని 33 కెవి సబ్ స్టేషన్లలో లైన్ మరమ్మత్తు పనులు చేపడుతున్నారు.దీంతో శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.



## బావుపేట బడి బాట కార్యక్రమం

జన సముద్రం న్యూస్, ఎల్కతుర్తి జూన్ 7: బావుపేట లొ బడి బాట... ఇంటింటా ఉపాధ్యాయుల ప్రచారం..ఎల్కతుర్తి మండల పరిధిలోని బావుపేట గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఉపాధ్యా యులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను కలిసి మాట్లాడి తమరి పిల్లలను అందరిని ప్రభు త్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సబ్జెక్ట్ కు ఒక ఉపాధ్యాయుడు,మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయుల బృందం, ప్రయివేట్ కు దీటుగా బోధన చేస్తారని,ఉచిత,విద్య,ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్, పౌష్టికహారం, వారనికి మూడు గ్రుడ్ల తో పాటుగా నాణ్యమైన విద్య అందిస్తారని అన్నారు.కార్యక్రమం లొ ఉపాధ్యాయులు కృష్ణ ప్రియా, సునీత, రామాదేవి, రషీడా శ్రీనివాస్ రవి కుమార్ పాల్గొన్నారు

# ఏపీ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు వైసీపీ దూరమైందా, జగన్ ఎక్కడ కూర్చుంటారు

## ప్రధాన ప్రతిపక్ష హోదా లేకపోతే.. జగన్ సంగతేంటి...?



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 7 జనసమూద్రం న్యూస్ ఆంధ్ర రాష్ట్రంలో 2014 నుండి2019 వరకు ప్రతిపక్షంలో ఉండి ఆ తరువాతఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి హోదాలో కొనసాగిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 2014-19 మధ్య ప్రధాన ప్రతిపక్ష నేతగానూ ఉన్నారు. అప్పట్లో ఆయన పార్టీకి 67 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి.కానీ తాజా ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకు పరిమితం కావడంతో జగన్‌కి ప్రతిపక్ష హోదా దక్కే అవకాశం లేదు.ఆయనకు సభలో ఎక్కడ సీటు కేటాయించాలనే విషయాన్ని స్పీకర్ నిర్ణయిస్తారు...ప్రధాన ప్రతిపక్ష హోదా లేకపోతే ప్రతిపక్ష నేతకు క్యాబినెట్ మంత్రి హోదా ఉంటుంది సభలో సీట్లు కేటాయింపులో విపక్షానికి ప్రాధాన్యం దక్కుతుంది..క్యాబినెట్ హోదా కలిగి ఉండడంతో పాటు పిఎస్, పిఏ, సహా సిబ్బంది.. అలవెన్స్ లు తదనుగుణమైన ఫోటో కాల్ కూడా వర్తిస్తుంది...సభలో చర్చల సందర్భంగా స్పీకర్ అనేక సందర్భాలలో ప్రధాన ప్రతిపక్ష నేతను సంప్రదించడం ఆనవాయితీ, సభలో ప్రశ్నలు వేసే విషయంలో కూడా ప్రధాన ప్రతిపక్షానికి ఎక్కువ శాతం ప్రాధాన్యం ఉంటుంది..మిగిలిన పార్టీలకు సభ్యుల సంఖ్యను బట్టి ప్రశ్నలను కేటాయిస్తారు వివిధ బిల్లులపై చర్చ సందర్భంగా సమయం కేటాయింపు కూడా ప్రతిపక్ష పార్టీ బలాన్ని బట్టి అనుసరించే ఉంటుంది.. ఇక జగన్మోహన్ రెడ్డికి వారి పార్టీ ఎమ్మెల్యేలకు ఎటువంటి స్థానాన్ని స్పీకర్ నిర్ణయిస్తాడు వేచి చూద్దాం అంటున్న విశ్లేషకులు..పెద్దవాళ్లు.. సమయ సందర్భాలను బట్టి ఒక మాట అనే వాళ్ళు "అప్ప" గుర్తుందా..! ఉన్నది పాయ.... ఉంచుకున్నది పాయ... అంటే ఇదే అనుకుంటా రెడ్డి..

# మిషన్ వాత్సల్య అమలుకు మరింత సమన్వయం తో పనిచేయాలి

## అనాధలకు అండగా మిషన్ వాత్సల్యం..

## జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 7 మిషన్ వాత్సల్య పథకం అమలుకు మరింత సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం 2024-25 ఆర్థిక సంవ్సరానికి మొదటి త్రైమాసిక సమావేశము ను వివిధ శాఖల అధికారులు తో జిల్లా బాలల సంక్షేమ మరియు రక్షణ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టరు వె. ప్రసన్న వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాదారణకు గురైన బాలలకు విద్యా, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అవసరాలకు వాత్సల్య పథకం కింద ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన, సంతోషకరమైన బాల్యాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. బాల కార్మికులు గుర్తింపు కోసం నిర్వహించే దాడులు ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రత్యేక స్థలాల ను గుర్తించి అక్కడ బ్లాక్ లెవెల్ విజిలెంట్ గ్రూప్ లను ఏర్పాటు చేసి తల్లిదండ్రులు ను ఎడ్యుకేట్ చేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే దిశగా అడుగులు ముందుకు వేయాలన్నారు. వలస కార్మికులు, భిక్షాటన చేసేవాళ్ళు నూ గుర్తించి సరైన ప్రమాణాలు పాటించాలి. బడి మనివేసిన, బడి బయట ఉన్న బాలల కు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తూ బడులు తీసిన తరువాత రీజాయిన్ అవ్వని బాలలు ఎవరైనా ఉంటే వారి గృహ సందర్శన చేసి కారణాలు తెల్సుకుని మరల స్కూల్ లో జాయిన్ అయ్యేటట్లు చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు పైన ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, మైనర్ లు వ్యామోహము, ప్రేమ, పెళ్లి అని లైంగిక



వేదింపులు కేస్ లలో ఇరుక్కుపోయి మానసిక సంఘర్షణ కు గురవుతున్నారు, వారిపైన పోలీసులు కేసు లు కూడా కడుతున్నారు, ఈ విధముగా వివిధ కారణాలతో నిర్లక్ష్యానికి గురైన సంరక్షణ అవసరమైన బాలల కు సంబంధించి న అంశాల తో పాటుగా చట్టాన్ని విభేదించే బాలల కు సంబంధించిన కేస్ లు గురించీ, ఇతర అంశాలు ముఖ్యంగా బాలల హక్కుల సంరక్షణ కొరకు ఉన్న జాతీయ కమిషన్ వారు నిర్దేశించిన ప్రమాణాలు అమలు చేయడం, ఆన్లైన్ పోర్టల్ లలో డేటా అప్లోడ్ చేయటం, ఫాలో అప్ చేయటం, రిపోర్ట్ చేయటం అన్నీ సమన్వయం తో చేసుకుని పిల్లల అభివృద్ధి కి పాటు పడాలని తెలియజేశారు. సమావేశంలో డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ సీనియర్ జడ్జి కెకెవి బులికృష్ణ, జె జె బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ బి. రచన, పి డి ఐసీడీఎస్ కె పద్మావతి, డి ఆర్ డి ఎ పి డి విజయ్ కుమార్, డి సి పి ఓ సీ హెచ్ సూర్య చక్ర వేణి, డి పి ఎల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పోలీసు అధికారి సుబ్బారావు, విశ్వం, కార్మిక శాఖ, మహిళాభివృది శిశు సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని, దర్శించుకున్న ముక్కా వారి కుటుంబం రైల్వే కోడూర్ ఎమ్మెల్యే ఆరోవ శ్రీధర్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 7 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూర్ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, రైల్వే కోడూర్ తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారు సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు, పెద్ద కుమారుడు సాయి విశాల్ రెడ్డి వారు, సతీమణి రిషిక రెడ్డి, మరియు "డేర్ అండ్ డైనమిక్ రెబల్ తెలుగుదేశం యూత్ లీడర్" ముక్క సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి "ఝాన్సీ లక్ష్మీబాయి' శిరీష రెడ్డి వారు, మరియు వేణుగోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు కలిసి రాపూరు మండలం పెంచలకోన నరసింహస్వామిని దర్శించుకోవడం జరిగినది..ఈ కార్యక్రమంలో ముక్కా వారి కుటుంబ సభ్యులు మరియు వాళ్ళ బంధుమిత్రులు ఆ లక్ష్మీనరసింహస్వామి.. ముక్కు బడిని తీర్చుకోవడం జరిగినది...



## జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని మర్యాదపూర్వంగా కలిసిన కారంపూడి కాపు సంఘం నాయకులు

జనసముద్రంన్యూస్, జూన్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కారంపూడి మండల ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జూలకంటి బ్రహ్మానందరెడ్డి కారంపూడి కాపు నాయకులతో మాట్లాడుతూ పట్టణం లో బాగా కష్టపడి మెజార్టీ అందించినందుకు బ్రహ్మానంద రెడ్డి కాపు నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మాచర్ల నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే కారంపూడి మండల టిడిపి,జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారని కాపు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తోట నరసింహారావు, బొమ్మిన శ్రీనివాసరావు, పలిశెట్టి రాఘవ, బొమ్మిన శేషగిరి ,పురం శెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిన వీర బ్రహ్మం,పలిశెట్టి శ్రీనివాసరావు,జక్క వీరయ్య ,పెనుగొండ రామబ్రహ్మం, రెస్టారెంట్ సుబ్బారావు,చింతపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి కూటమి అభ్యర్ధులకు,జనసేన పార్టీకి అఖండ మెజారిటీతో విజయాన్ని అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 7ఏలూరు నియోజకవర్గ ప్రజలందరికీ,జనసేన,బిజెపి, తెలుగుదేశం కూటమి తరపున అభినందనలు తెలియజేస్తు న్నామని జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు.. ఏదైతే విధ్వంసంతో కూడినటువంటి ప్రభుత్వాన్ని కూలగొట్టి స్పష్టమైన తిరిగి లేనటువంటి మెజార్టీని ఎన్నడూ లేనట ువంటి తీర్పునిచ్చిన ప్రజలందరికీ జనసేన పార్టీ నుండి పేరుపేరునా అభినందనలు.. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడే విధంగా ఈరోజు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా కూటమికి భారీ విజయాన్ని ఇచ్చి ఎవరైనా సరే అధి కారంలోకి వచ్చాక విధ్వంసాన్ని సృష్టించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాజ్యాంగాన్ని కాలరాస్తే ఏ విధంగా ఉంటుందో అని ఈ తీర్పుద్వారా నిరూపించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాని అన్నారు.. మరీ ముఖ్యంగా ఏలూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేనటువంటి మెజారిటీని ఒక మంచి పరిపాలన అందించమని ఒక బలమైన మెజారిటీని ఇచ్చి ఎదుట వ్యక్తులకు డిపాజిట్లు కూడా కోల్పోయే విధంగా తీర్పునిచ్చిన ఏలూరు ప్రజానీకానికి, ఉపాధ్యాయ,కార్మిక,కర్షక,వ్యాపార, వాణిజ్య పౌరులందరికీ, మహిళా సోదరీమణులకు, అనేక ప్రాంతాల నుండి వచ్చి ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడిన ప్రతి ఒక్క ప్రజలందరికీ ఏలూరు జనసేన పార్టీ నుంచి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రజల పక్షాన, ప్రజాస్వామ్యం పక్షాన, ఇప్పుడు ప్రభుత్వంలో భాగస్వామ్యమైన ప్రజల పక్షాన ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ప్రజానికానికి ఏలూరు నియోజవర్గ ప్రజలందరికీ తెలియజేస్తున్నామని అన్నారు.. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన సరిది రాజేష్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు,వీరంకి పండు, పైడి లక్ష్మణరావు,వేముల బాలు తదితరులు పాల్గొన్నారు..



## టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డి వారికి, ఎమ్మెల్యే శ్రీధర్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి కడప జిల్లా సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ 07ఆంధ్ర ప్రదేశ్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి వారికి, శాసనసభ్యులు శ్రీధర్ వారికి మర్యాదపూర్వకంగా కలిసిన సమతా సైనిక దళ్ కడప అన్నమయ్య జిల్లా ల సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు చౌడవరం సుబ్బ నరసయ్య సమతా సైనిక దళ్ మండల అధ్యక్షులు మోడీ శ్రీనివాసులుఅంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఉపఅధ్యక్షులు పోలంరెడ్డి మల్లికార్జున అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జట్టి చిరంజీవి అంబేద్కర్ సేవా సమితి ఓబులవారిపల్లి మండల అధ్యక్షులు జంగంపల్లి నరసింహులు మరి కొంతమంది దళిత నాయకులు ఆయనకు గజమాలతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు




## కేంద్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల సాయం

### పశువులు ఉన్న ప్రతి రైతుకు... సబ్సిడీ రూపంలో సహాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 7 జనసముద్రం న్యూస్ ఆంధ్ర రాష్ట్ర రైతులకురైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా రైతులకు పశువుల పాక నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. అలాగే దీనిపై సబ్సిడీ కూడా ఇస్తోంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే రైతులు సమీప బ్యాంక్‌కు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారమ్‌ను నింపాల్సి ఉంటుంది. మరి ఇంకెందుకు ఆలస్యం వెంటనే మీ సమీప బ్యాంక్‌కు వెళ్లి ఈ పథకానికి దరఖాస్తు చేసుకోండి.





## జూలకంటి కి అభినందనలు తెలిపిన యర్రబాలెం టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, జూన్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డి సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో రికార్డు స్థాయిలో 33,318 ఓట్లు సాధించినందుకు గాను అభినందనలు తెలిపేందుకు గుంటూరు లోని బ్రహ్మారెడ్డి నివాసానికి శుక్రవారం వెళ్ళటం జరిగింది . ఈ సందర్భంగా వారు ఆయన్ని శాలువాతో సత్కరించి, పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు . శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నాదెండ్ల బ్రహ్మయ్య, రాయంకుల కోటేశ్వరరావు, రాయంకుల వెంకట్రావు, నలబోతుల రామయ్య, నలబోతుల నాగార్జున, రాయంకుల వెంకట్రావు (పెద్ద కాపు), రాయంకుల శేషయ్య, రాయంకుల కిరణ్, బొర్రా కోటేశ్వరరావు, అలవాల శ్రీను, మిరియాల శ్రీను, ముష్టిపల్లి వీరయ్య, ముష్టిపల్లి బాబు, బయారపు తిరుపతయ్య, గురవయ్య ఉన్నారు.




## మలేరియా పట్ల అప్రమతంగా ఉండాలి. మలేరియా అధికారి జే గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 7మలేరియా జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సకాలంలో వైద్య చికిత్స తీసుకోకపోతే ప్రాణాపాయమని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు గవరవరం చెరువుగట్టు ప్రాంత ప్రజలకు "మలేరియా వ్యతిరేక మాసోత్సవ" కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మనకు ఎక్కువగా హాని చేసే దోమలైన మలేరియా కారక దోమ అనాఫిలస్, డెంగీ కారక దోమ ఎడిస్ మన గృహాలలో ఉండే మంచి నీటి నిల్వ ప్రాంతాలలో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం ఆచరించాలని మలేరియా ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో ఉన్నప్పటికీ అక్కడక్కడా పట్టణ ప్రాంతాలు కూడా విస్తరించే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరం, చలి వణుకు, చెమట పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే మలేరియా జ్వరం అని అనుమానించి అశ్రద్ధ చేయకుండా సమీప ఆరోగ్యంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సందర్శించాలని మలేరియా డెంగు పరీక్షలు ఉచితంగా చేస్తామని ప్రభుత్వ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు, మలేరియా నిర్మూలనలో ప్రజలు భాగస్వామి కలిగి తమ గృహాలు గృహ పరిసరాల్లో ఉండే నీటి నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త జి నాగమణి హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు, సి.హేచ్ .రమేష్, అయ్యప్ప, ఆశా కార్యకర్తలు కే. శాంతి, వసంత తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే చిర్రీ బాలరాజుని కలిసిన శుభాకాంక్షలు తెలియజేశారు జన సైనికులు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి. జూన్ 7ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే ఘన విజయం సాధించిన సందర్భంగా. ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే బాలరాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు టౌన్ ప్రెసిడెంట్ అంజిబాబు తరగళ్ళ శ్రీను బండారు నాగబాబు చిలుకూరి ఫణి అంబటి రాజేష్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఈ విజయం నా ఒక్కడిది కాదు - నా విజయం కోసం కృషి చేసిన ప్రజలందరి విజయం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 7దుగ్గిరాలలోని దెందులూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు సహా ఏలూరు జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి చింతమనేని ప్రభాకర్ గారికి శుభాకాంక్షలు తెలిపారుశుభాకాంక్షలు తెలుపటానికి వచ్చిన ప్రజలందరికీ చింతమనేని ప్రభాకర్ కృతజ్ఞతలు తెలుపుతూ, ఇది తన ఒక్కడి విజయం మాత్రమే కాదని, తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరి విజయం అని తెలిపారు.



## టిడిపి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు కు అభినందనలు తెలియజేసిన ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్.

జనసముద్రంన్యూస్, జూన్ 7 , పల్నాడు జిల్లా , నరసరావుపేట. ఇటీవల జరిగిన 2024 జనరల్ ఎలక్షన్లలో నరసరావుపేట నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన చదలవాడ అరవింద్ బాబు ఘనవిజయం సాధించారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటిరీ యస్. గురుబ్రహ్మం ఆధ్వర్యంలో అరవింద బాబు కు మెమొంటో బహుకరించి శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటి స్టాఫ్ %ఢ% వర్కర్స్ యూనియన్ సి.పి డి.సి.ల్ యూనిట్ సెక్రటరీ యం.శ్రీకాంత్, సెక్రటరీ కె.ప్రవీణ్, యూనియన్ నాయకులు యస్. వెంకట్ ,పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ యస్.ప్రసన్నకుమార్,ట్రెజరర్ యస్.గిరిబాబు, అడిషనల్ సెక్రటరీ టి.శివ నారాయణ,జనరల్ సెక్రటరీ ఎస్కే అబూబకర్,ఆఫీస్ సెక్రటరీ ఎస్కే కరీముల్లా, గంగాధర్ రావు, ఎస్కే రఫి, యాసీన్, పి. వెంకట రాయుడు, డి.సుభాని, మీటర్ రీడర్స్ జనరల్ సెక్రటరీ ఏ.శివ సాయి, గ.శ్రీనివాస్ రెడ్డి, రాధా కృష్ణ , షఫీ పాల్గొన్నారు



## పెంచలకోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ కుటుంబం ఎమ్మెల్యే తో కలిసి

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 07ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సమేతంగా రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తో కలిసి నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు అందుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రూపానంద రెడ్డి, కుటుంబం రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్

# శభాష్ చిరుమామిళ్ళ...మాచర్ల గెలుపులో నీ మాట నిలబెట్టుకున్నావ్.... టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

జనసముద్రంన్యూస్, జూన్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ని గెలిపించుకోని మీ దగ్గరకు వస్తా అని చెప్పావు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నావు... శభాష్ చిరుమామిళ్ళ మధుబాబు అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం రాత్రి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి , టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు లు మర్యాదపూర్వకంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలుసుకొని శు భాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికరమైన సంభాషణ చోటు చేసుకుంది . కూటమి తరపున జూలకంటి బ్రహ్మారెడ్డి ని మాచర్ల నియోజకవర్గంలో ప్రకటించినప్పుడు చిరుమామిళ్ళ మధుబాబు ను కూడా అభిప్రాయం అడిగారు చంద్రబాబు . ఖచ్చితంగా మాచర్ల నియోజకవర్గం లో జూలకంటి ని గెలిపించుకోని మిమ్మల్ని కలుస్తాను అని మధుబాబు అన్నారు. తదుపరి మాచర్ల నియోజకవర్గం లోని తన సామాజిక వర్గాన్ని ఒక తాటిపైకి తీసుకొచ్చి జూలకంటి కి పల్నాడు జిల్లా లోనే అత్యధిక మెజారిటీ సాధించడంలో మధుబాబు సఫలీకృతులయ్యారు. ఇప్పటి వరకు నియోజకవర్గం లోని పిన్నెల్లి కుటుంబీకులు తమ ఏలుబడిలో ఉన్న వివిధ మండలాల్లోని ప్రధాన సామాజిక వర్గాలను విభజించి పాలించారు ఇటువంటి తరుణంలో మధుబాబు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నుంచే జూలకంటి వెన్నంటే ఉండి ప్రచారంలోనూ, పోలింగ్ లోనూ తమ సామాజిక వర్గానికి చెందిన గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించి బ్రహ్మారెడ్డి కి ఓట్లు పోలయ్యేలా సఫలీకృతులయ్యారు. దీంతో బ్రహ్మారెడ్డి కి నియోజకవర్గం లో భారీ మెజారిటీ లభించింది.



## ఎమ్మెల్యే వెనిగండ్ల రామును-మర్యాద పూర్వకంగా కలిసిన గుడివాడ పోలీస్ శాఖ





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ. జూన్.7. రాముకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన డిఎస్పీ శ్రీకాంత్.... సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది.శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వద్దు... మనమందరం ప్రజాసేవకులమే: వెనిగండ్ల రాముగుడివాడలో గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టండి.... గంజాయి రహిత గుడివాడ కోసం నేను ఎంతవరకైనా వెళ్తానునియోజవర్గ పరిధిలోని పోలీస్ అధికారులతో తన కార్యాలయంలో సమావేశమైన రాము.గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా.... గుడివాడలో అరాచకాలకు స్వస్తి పలికి.... ప్రజలకు మంచి చేయడంలో అందరం కలిసి పనిచేద్దామన్న రాము. టిడిపి పాలనలో పోలీసులు స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు.... శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేసే కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చిన రాము. సిఐలు శ్రీనివాస్, ఏసుబాబు, సత్యనారాయణ, నియోజకవర్గ పరిధిలోని గుడివాడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు.... పలువురు పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలతో రాముకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు

## యార్లగడ్డ వెంకట్రావు భారీ విజయం జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో101 కొబ్బరికాయలు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్ 7. గన్నవరం నియోజకవర్గం, పెద్ద ఆవుటపల్లి లోని బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో 101 టెంకాయలతో మొక్కు తీర్చుకున్న టిడిపి నేతలుయార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించడం, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతో టీడీపీ నాయకులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, పెద్ద ఆవుటపల్లి గ్రామానికి చెందిన మండల మహిళా అద్యక్షురాలు మండవ రమ్యకృష్ణ యార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో 101 టెంకాయలు కొట్టాలని మొక్కుకున్నారు. ఈ మేరకు పెద్ద ఆవుటపల్లి గ్రామ టిడిపి నాయకులు మరియు యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి సమక్షంలో ఆమె మొక్కును తీర్చుకున్నారు. ముందుగా ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టే కార్యక్రమాన్ని మెదటి టెంకాయ యార్లగడ్డ జ్ఞానేశ్వరీ చేతులమీదుగా కొట్టి మిగిలినవి మండవ రమ్యకృష్ణ దంపతులు మరియు గ్రామ ప్రముఖ టిడిపి నాయకులు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీమతి యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ గెలుపును గన్నవరం నియోజకవర్గ ప్రజల గెలుపుగా ఆమె అభివర్ణించారు. ఎన్నికల ప్రచార సమయంలో యార్లగడ్డ వెంకట్రావు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తారని, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండవ రమ్యకృష్ణ, లక్ష్మీ, శ్రీకాంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు మున్నా రామకృష్ణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, కొండేటి కొండలరావు, కొండేటి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ విజయ్ బాబు, యార్లగడ్డ లక్ష్మయ్య, పరసా కిరణ్, వేగే సూర్యనారాయణ, మరీదు శ్రీధర్, గొట్టుముక్కల కృష్ణారావు, కుందేటి నాని, కట్నేని శివనాగేశ్వరరావు, గుండపనేని రాజేంద్ర, నవులూరు శివయ్య, వీరంకి రంగారావు, వీరంకి జోజిబాబు, మేడేపల్లి రమ, మల్లేశ్వరి, రాధిక, లావణ్య, సుజాత, సాయి ప్రత్యూష, విజయలక్ష్మి, యార్లగడ్డ లక్ష్మీ, యార్లగడ్డ కుమారి, యార్లగడ్డ రజనీ, యలమంచిలి మణి, యార్లగడ్డ సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

అనంతపురం జిల్లా,జనసముద్రం న్యూస్, జూన్ 7: అనంతపురం నియోజకవర్గం శాస నసభ్యులు (ఎమ్మెల్యే) దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి అఖండ విజయానికి కృతజ్ఞతలుగా బుక్కరాయసముద్రం మండలం లోని( హజరత్ సయ్యద్ ఖాదర్ మొహియుద్దీన్ షా ఖాద్రి ) దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, మహబూబ్ బాషా, నూర్ బాబా, శైక్ష, అతిఫ్, ఇస్మాయిల్ పాలుగోన్నారు



## బ్రహ్మారెడ్డి గెలుపు సందర్భంగా జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

జనసముద్రంన్యూస్, జూన్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి భారీ మెజారిటీతో అనగా 33,318 ఓట్లతో గెలిచిన సందర్భంగా మాచర్ల టౌన్ లో 7.6.24 శుక్రవారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు టీడీపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, అభిమానులు , మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ గారిని కలిసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

శ్రీ సత్యసాయి జిల్లా ,మడకశిర జనసముద్రం న్యూస్, జూన్ 07:ఉండవల్లి పట్టణం లోని తన నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . అనంతరం మడకశిర పట్టణం అబివృద్ధి గురించి చర్చించి పార్టీ నాయకులు శ్రమ వివరించారు.




## ఏపీ CS గా నీరభ్ కుమార్ ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరభ్ కుమార్ ప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.1987 బ్యాచ్ కి చెందిన నీరభ్.. గతంలో భూపరిపాలన ప్రధాన కమిషనర్ గా పనిచేశారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.